TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 97 గురువారం జనవరి30 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించాలి




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ సత్తుపల్లి తాహసిల్దార్ కు వినతి ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలలో నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో కోర్టు నుంచి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా జరిగింది. అనంతరం మండల తాసిల్దార్ కి వినతి పత్రి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, అతినిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని ఫలితంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హు లకు సంక్షేమ పథకాలను ఉత్తింపజేయటం సరైంది కాదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు. సంబంధం లేని పైరవీకారులు జోక్యం చేసుకొని పథకాలన అర్హులకు చెందకుండ చేయడం సరైనది కాదని, గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గంటా శ్రీను అమర్లపూడి శరత్ మండల కార్యదర్శి తాటిరాజు నాయకులు దుంప రాఘవులు, కందిమల్ల ప్రసాద్, సున్నం కృష్ణ, రాజారావు, ఆదం సాహెబ్, భాస్కరరావు, కృష్ణ, కిషోర్ అలివేలు,దేవి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## హైవే రహదారిపై ఘోరం



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి:సత్తుపల్లి, జనవరి 29, మన ప్రజాప్రతినిధి న్యూస్:- ఖమ్మంజిల్లా పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి గ్రామ శివారులో హైవే రహదారిపై బుధవారం ఘోరం జరిగింది.గుర్తు తెలియని వాహనం వానరాన్ని(కోతిని) డీ కొట్టింది.దీంతో వానరం అక్కడక్కడే రక్తం కక్కుతూ మరణించింది.ఆర్ బి అధికారులు కానీ ఫారెస్ట్ శాఖాధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు.అడవులు నరికి జామాయల్,టేకు మొక్కలు పెంపకంతో కోతులు జనావాసాలలోకోస్తున్నాయి.ఇప్పటికైనా కోతికి అంత్యక్రియలు చేయాలని, వన్యప్రాణులను రక్షించాలి.

## క్యాలెండర్ ఆవిష్కరణ అడవిదేవులపల్లి ఎస్ ఐ శేఖర్



మనప్రజాప్రతినిధి//అడవిదేవులపల్లి:అడవిదేవులపల్లి, మండలం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శేఖర్, అన్నారు ప్రజా ప్రతినిధి దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ జర్నలిస్టులు వారధిగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, పచ్చిపాల లింగయ్య యాదవ్,బోళ్ళ మహేష్ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన సిరిసిల్ల టౌన్ సీఐ




మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల:మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను సిరిసిల్ల పట్టణ టౌన్ సీఐ కె. కృష్ణ ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి -ఎవరికీ భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాయలన్నారు ౦ పత్రిక రంగంలో మనప్రజాప్రతినిధి తెలుగుదినపత్రిక సిరిసిల్ల జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ పులి మల్లేశంగౌడ్ మానకొండూరు కాన్స్టెన్సీ రిపోర్టర్ బత్తిని ఆంజనేయులు గౌడ్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి సంపేట బాలాజీ, సిరిసిల్ల కాన్సెన్సీ రిపోర్టర్ నూనె శ్రీనివాస్,సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ ఆకులమురళిమోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఇల్లంతకుంట ఎస్ఐ




మనప్రజాప్రతినిధి//మానకొండూర్:- నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఇల్లంతకుంట ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఇల్లంతకుంట ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి -ఎవరికీ భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాయలన్నారు ౦పత్రిక రంగంలో మనప్రజాప్రతినిధి తెలుగుదినపత్రిక సిరిసిల్ల జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ పులి మల్లేశంగౌడ్ మానకొండూరు కాన్స్టెన్సీ రిపోర్టర్ బత్తిని ఆంజనేయులు గౌడ్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి సంపేట బాలాజీ, సిరిసిల్ల కాన్సెన్సీ రిపోర్టర్ నూనె శ్రీనివాస్,సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ఆకులమురళిమోహన్ గౌడ్,గొర్ల సురేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ప్రజల పాలిటశాపంగా అదాని సిమెంట్




**-సూర్యాపేట జిల్లా ప్రజల పాలిట శాపంగా మారిన అదాని సిమెంట్ పరిశ్రమ కాలుష్యం**

మనప్రజాప్రతినిధి//హైదరాబాద్ బ్యూరో:నల్లగొండ జిల్లా వాడపల్లి మండలం గణేష్ పహాడ్ గ్రామంలోని అదాని సిమెంట్ ఫ్యాక్టరీ నుండి విడుదయ్యే కాలుష్యం సూర్యాపేట జిల్లా ప్రజల పాలిట శాపంగా మారింది. ఈ ఫ్యాక్టరీ నుండి విడుదలయ్యే విషపూరిత పొగ, బూడిద, దుమ్ము తదితర వ్యర్థాలతో ఈ ప్రాంత ప్రజలు కాలుష్యపు కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని శూన్యపహాడ్, మహంకాళిగూడెం, రావిపాడు, జాన్ పహాడ్ గ్రామం మరియు దర్గా పరిసర ప్రాంత ప్రజలకు శాపంలా మారిందని వాపోతున్నారు. పరిశ్రమ నుండి వచ్చే కాలుష్యంతో పాటు భారీ వాహనాల రాకపోకల వల్ల ఏర్పడే సిమెంటు దుమ్ముతో పంట పొలాలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్నా సిమెంట్ ఇండస్ట్రియల్ నల్గొండ జిల్లా కింద ఉందని పక్కనే ఉన్న సూర్యాపేట జిల్లా కింద ఉన్న గ్రామాలకు మాత్రం పెన్నా సిమెంట్ పరిశ్రమ గ్రామాల డెవలప్మెంట్ నిధులు కేటాయించకపోవడంతో ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యం దుమ్ము ధూళితో తమ ప్రాంతాలు నష్టపోతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గత కొంతకాలంగా చిమ్నీ నుండి వెలువడే పొగతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. తాజాగా పెన్నా సిమెంట్ ఇండస్ట్రియల్ లిమిటెడ్ పరిశ్రమను అదాని గ్రూప్ అనుబంధ సంస్థ కొనుగోలు చేసింది. ఇప్పటికైనా పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ పరిసర గ్రామాలైన సూర్యాపేట జిల్లా గ్రామాలకు విలేజ్ డెవలప్మెంట్ నిధులు కేటాయించి పరిశ్రమల ద్వారా సేవలందించాలని స్థానికులు కోరుతున్నారు. గత కొంతకాలంగా వెలువడే పొగపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మేయర్ సంచలన నిర్ణయం..!



మనప్రజాప్రతినిధి//హైదరాబాద్ బ్యూరో:త్వరలో జరిగే గ్రేటర్ ఎన్నికల్లో తాను తిరిగి కార్పొరేటర్‌గా పోటీ చేయడం లేదని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్పష్టం చేశారు. 'మేయర్‌గా, నగర ప్రథమ పౌరురాలిగా ఎంతో విజయవంతంగా పని చేశాననే సంతృప్తితో ఉన్నాను. అందుకే మరోసారి పోటీ చేయబోవడం లేదు.. కొత్త వారికి కూడా అవకాశాలు రావాలి కదా..' అని అన్నారు. మంగళవారం ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్‌లో రూ. 1.98 కోట్లతో నిర్మిస్తున్న వైకుంఠధామానికి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతాముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి 11 తరువాతే అవిశ్వాసానికి అవకాశం ఉందని, ఆ తరువాతే ఆ విషయంపై స్పందిస్తానని పేర్కొన్నారు. అవిశ్వాసం పెట్టాలంటే 98 మంది సభ్యుల మద్దతు అవసరమని, అంతమంది ఉంటే కలెక్టర్‌కు లేఖ ఇచ్చినా నెల, నెలన్నర రోజులు పడుతుందన్నారు. తనపై ఆరోపణలు చేసిన వారిపై తాను తిరిగి ఆరోపణలు చేయబోనని బదులిచ్చారు. గ్రేటర్ ఎన్నికల్లో పోటీ చేయనన్న మేయర్ ప్రకటన నేపథ్యంలో ఆమె రాజకీయ భవిష్యత్తుపై భిన్న ప్రచారాలు జరుగుతున్నాయి. నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీ లేదా ఏదైనా సంస్థకు చైర్మన్‌గా అవకాశం లభించవచ్చని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

# పేదలకు అండగా ఎస్ ఎస్ సి బ్యాచ్

మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల:సిరిసిల్ల పట్టణంలో బుధవారం రోజున ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విజ్ఞాన వర్ధిని హై స్కూల 2000 బ్యాచ్ విద్యార్థుల సౌజన్యంతో సిరిసిల్ల శివారులో నివసిస్తున్న 50 నిరుపేదల కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొని సమాజంలోని అసమాన తలను తొలగించాలని ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మోర శ్రీహరి పోకల కిరణ్, తడుక భాను శ్రీగాధ వేణు, దుర్గాప్రసాద్, ప్రేరణ స్వచ్ఛన సంస్థ ప్రతినిధులు అన్నారపు వేణుగోపాల్,నీలి సంతోష్,బూర సతీష్,శ్రవణ్,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



-నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన 2000 ఎస్ ఎస్ సి బ్యాచ్

-ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీలి

# రోడ్డు భద్రత అవగాహన




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:వేగం కన్నా ప్రాణం ఎంతో విలువైనది. రోడ్డు భద్రత మనందరి బాధ్యత కావాలని సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో "జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు" జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన స్థానిక గీతాంజలి విద్యాలయంలో ప్రిన్సిపల్ చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాలు నివారణ లక్ష్యంగా ఈ మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు. విద్యార్థులు రోడ్డు సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్, కారు నడిపేవారు హెల్మెట్ ధరించాలని సూచించారు."రోడ్డు భద్రత ఆనందాన్నిస్తుంది.అతివేగంతో, అజాగ్రత్తగా వాహనం నడిపితే అదే ఆఖరి ప్రయాణం అవుతుందన్నారు.వాహనం జాగ్రత్తగా నడిపితే జీవితం "జాయి ఫుల్" గా ఉంటుందన్నారు. ప్రయాణం వలన మిగలాల్సింది బాధ కాదు ఆనందం అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ , తరచుగా ప్రమాదాలకు కారుకులయ్యే వారి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం, వాహనాలు కండిషన్లో లేకపోవడం, సెల్ఫోన్లో మాట్లాడుతూ, పరధ్యాసలో అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులచే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని,మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని గీతాంజలి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు.

# చిత్తలూరి దంపతులకు స్వచ్ఛంద సంస్థల నివాళి



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకుడు, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు, గురు జ్యోతి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ మాతృ పితృమూర్తులు చిత్తలూరు వీరమ్మ, రాజ ఇటీవల మరణించిన సందర్భంగా గురువారం సత్తుపల్లి పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ప్రసాద్ స్వగృహంలో ఘనంగా చిత్తలూరి దంపతులకు నివాళులర్పించారు. చిత్తలూరి తంబి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీరమ్మ ,రాజా దంపతులు సమాజానికి అందించిన సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షులు కొత్తూరు ప్రభాకర్ రావు, సుభాష్ యువజన సంఘం అధ్యక్షులు పి. ఎల్. ప్రసాద్, గురు జ్యోతి అధ్యక్షులు గాది రెడ్డి సుబ్బారెడ్డి , నవ చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గాదె నరసింహారెడ్డి, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ జంగా సత్యనారాయణ, వాసవి క్లబ్ బాధ్యులు శివ కుమార్, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు




-సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి
-సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేద ప్రజలకు ఆర్థిక భరోసా
-చెరుకు శ్రీనివాస్ రెడ్డి
బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మనప్రజాప్రతినిధి//చేగుంట: సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండల పరిధిలోనీ నిరుపేదలు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చేగుంట జంగళ సాయికుమార్ యాదవ్ కు రూ.37,500/- రూపాయల, అన్నసాగర్ గ్రామానికి చెందిన, వెంకటేష్ గారి శంకుతల కు 60,000 వెల చెక్కు ను, చేగుంట కు చెందిన రూబీనా సుల్తాన్ 60,000,రూపాయలు చెక్కు ను, బత్తుల కుమారయ్య 30,000 వల్లభపూర్ గ్రామనికి చెందిన బాధితులకు చెక్కు రూపేణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని పేర్కొన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు. ఈ మేరకు వైద్య చికిత్సకు సహకారం అందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుర్మ లక్ష్మి, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి,భూంలింగాగౌడ్,,ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, ఏ ఎం సి మాజీ చైర్మన్ వెంగల్ రావు,మాజీ సర్పంచ్ భాస్కర్,అయిత పరంజ్యోతి, నాగేష్ గుప్తా, జగన్ గౌడ్ స్వామి,ఆగమయ్యా, బాలిరెడ్డి, రాజా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# డా.శ్రీనివాస్ గౌడ్ కి సన్మానం

మనప్రజాప్రతినిధి//శాలిగౌరారం:శాలిగౌరారం మండలానికి చెందిన ప్రముఖ డాక్టర్ పవన్ సాయి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా.ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గారిని కలిసి సన్మానించిన బీసీ నాయకులు.. ఎంతో మంది నిరుపేదలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ.. అదేవిదంగా నిరుపేద విద్యార్థులకు మరియు పేదలకు ఆర్థికంగా సహాయం చేస్తూ ఎంతో మంది మన్నలను పొందుతూన్న డా. శ్రీనివాస్ గౌడ్ గారు పేదలకు అందుబాటలో ఉండటం కొసం ప్రతి బుధవారం నకిరేకల్ లోని హరికృష్ణ హాస్పిటల్ లో వారి సేవలను అందిస్తున్నందుకు గాను కలసి సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాలిగౌరారం సీఈఓ నిమ్మల ఆంజనేయులు, జెరిపోతుల చంద్రమౌళి గౌడ్, గుండగొని వెంకన్న గౌడ్, బట్ట శ్రీనివాస్ మాదిగ, బాకీ వెంకటయ్య,చిల్లంశెట్టి లక్ష్మి శ్రీనివాస్,తండు నగేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు నిర్మాణ నిధులు మంజూరు



మనప్రజాప్రతినిధి//శాలిగౌరారం:మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి శాలిగౌరారం మండలంలోని పంచాయతీరాజ్ ఎం ఆర్ ఆర్ గ్రాంట్ కింద బీటి రెన్యువల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్టు శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమరం రెడ్డి బుధవారం మాట్లాడుతూ నకిరేకల్ - గురజాల రోడ్డు నుంచి భైరవునిబండ వరకు 9 కిలోమీటర్ల బీటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 25 లక్షలు, భైరవునిబండ నుంచి అమ్మనబోలు 5.20 కిలోమీటర్లు 1 కోటి 31 లక్షలు , గురజాల నుంచి ఉప్పలంచ 8 కిలోమీటర్లు 1 కోటి 98 లక్షల బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసేందుకు సహకరించిన రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు



మనప్రజాప్రతినిధి//యాదాద్రి:యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో ఫిబ్రవరి 01-02 మరియు 03 తేదీలలో రాపాక(డి) యువజన కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాల్లో పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేయగలరని క్రీడల కార్యనిర్వాక కమిటీ అధ్యక్షులు ముక్కామల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఇట్టి క్రీడలకు విచ్చేయుచున్న క్రీడాకారులకు భోజన వసతి మరియు క్రీడాకారులకు వసతిగృహం సౌకర్యం కలదు. ఈ క్రీడలకు విజేతలకు బహుమతులు మొదటి బహుమతి 40,116/-, రెండో బహుమతి 30,116/-, మూడవ బహుమతి 25,116/-, నాలుగో బహుమతి 20,116/-, ఐదవ బహుమతి 15,116/- ఆరవ బహుమతి 10,116/- లు కలదు. సంప్రదించాల్సిన నెంబర్లు 9676841956 (శ్రీకాంత్), 9618800838 (పరుశరాములు), 9705530224 (లక్ష్మణ్), 9010317473 (మహేష్) ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిప్పలపల్లి పరుశరాములు, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి చిప్పలపల్లి మహేష్, కమిటీ సభ్యులు ముక్కముల మహేష్, గొలుసులు ఉమేష్, సుంకే రవి, శీలం సంపత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

-మనప్రజాప్రతినిధి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్జి
-దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మనప్రజాప్రతినిది//దుబ్బాక:మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను చేగుంట లో అర్ %డ%బి గేస్ట్ హౌస్ లో,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు, అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలని, ఎవరికీ భయపడకుండా నిర్భయంగా,నిస్సంకోచంగా వార్తలు రాయలన్నారు,పత్రిక రంగంలో మనప్రజాప్రతినిధి తెలుగుదిన,పత్రిక మంచి గుర్తింపు పొందిందని అన్నారు మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, మాజీ ఏ ఎం సి చైర్మన్ వెంగల్ రావు, భాస్కర్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు, పల్లె రాంచంద్రం గౌడ్, భోంలింగ గౌడ్, అయిత పరంజ్యోతి, నగేష్ గుప్తా, జగన్ గౌడ్ రాజగౌడ్,తదితరులు పాల్గొన్నారు




# పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మున్సిపాలిటీలలో ప్రతి ఒక్క అధికారి తన విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సిరిసిల్ల మున్సిపాల్టీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.మున్సిపాలిటీ లలో పని చేస్తున్న సిబ్బంది, అధికారుల వివరాలు, వారు నిర్వహిస్తున్న విధులు, సానిటరీ డోర్ కలెక్షన్ , ఎన్ని చెత్త బుట్టలు పంపిణీ చేసారు, వాహనాలు వివరాలు, వర్కింగ్ నాన్ వర్కింగ్, ట్రెడ్ లైసెన్సు లు, వాటి ఆదాయ వివరాలు బిల్డింగ్ పెర్మిషన్స్, వి.ఎల్.టి, ఆస్తి పన్ను వసూళ్లు, స్లీపింగ్ యంత్రాలు, వాటర్ ట్యాంక్ ,డోజేర్స్, బ్లేడ్స్,వర్మి కాంపోస్ట్, ఎస్.టి.పి ప్లాంట్ పని తీరు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ సిబ్బంది కి అనుమతి లేనిదే సెలవులు మంజూరు చేయరాదని అన్నారు. సిరిసిల్ల పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య సిబ్బంది హాజరు అటెండెన్స్ పక్కాగా నమోదు జరగాలని, ప్రతి రోజూ చెత్త సేకరణ పకడ్బందీగా చేయాలని అన్నారు. మున్సిపల్ వాహనాలకు ప్రభుత్వ పెట్రోల్ బంక్ లో మాత్రమే డీజిల్ వాడాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ వాహనాలకు జి.పి.ఎస్. ట్రాకర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు ఆ వాహనాల మూమెంట్ ను మానిటరింగ్ చేయాలని అన్నారు. మున్సిపాలిటీ లలో జారీ చేసిన ట్రెడ్ లైసెన్స్, వాటి రిన్యువల్స్, వసూలు చేస్తున్న లైసెన్స్ ఫీజు పునః పరిశీలించాలని, పూర్తి స్థాయిలో ప్రతి వ్యాపారి నుంచి ట్రెడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని, కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100% ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు. నూతన భవన నిర్మాణాల అనుమతులు, నూతన లేఔట్ అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. నూతన లేఔట్ లలో ఓపెన్ ప్లెస్, ఇతర నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చూడాలని అన్నారు. పట్టణాలలో మొక్కల పెంపకం, త్రాగు నీటి సరఫరా సంబంధిత వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సిరిసిల్ల బైపాస్ రోడ్డు వద్ద బ్లేడ్ యంత్రాలతో మిడియన్, రొడ్డు పక్కన ఉండే పిచ్చి మొక్కల తొలగిస్తూ శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు.మున్సిపాలిటీ లలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి గతులు తెలుసుకున్న కలెక్టర్ ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. పట్టణాలలో అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని నిర్మాణాలకు ఆస్కారం ఇవ్వవద్దని, వాటర్ బాడిస్ ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు ఈ సమీక్షా సమావేశంలో సిరిసిల్ల మునిసిపల్ కమీషనర్ లావణ్య, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం సమీక్ష

-అనుభవమైన ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో అయినా ఉంటే ఇలాంటి సేవలు అందుబాటులోకి వస్తాయి
-రేపటి నుంచే రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభం
మొదటి దఫాలో పౌరులకు అందుబాటులోకి 161 సేవలు
వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష




మనప్రజాప్రతినిధి//అమరావతి:వాట్సాప్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం రేపటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో సీఎం సమీక్షించారు. మొదటి విడతగా పౌరులకు 161 సేవలను ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సీఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటి సారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అదేవిధంగా పౌరుల





సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది. రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ



నేరేడుచర్ల//మన ప్రజాప్రతినిధి: లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు మరియు జనసేన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు మెగాస్టార్ పవర్ స్టార్ తల్లి గారైన కొణిదల అంజనా దేవి జన్మదినం సందర్భంగా స్పందన జూనియర్ కళాశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి,సరికొప్పుల నాగేశ్వరావు వారు మాట్లాడుతూ సినీ రంగంలో ఈ ఇద్దరు హీరో లు చిత్ర పరిశ్రమలో సమాజానికి అందించిన సేవల కు నేను వారి అభిమానిని కావడం గర్వకారణమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు ఎం జె ఎఫ్ కట్టా శ్రీనివాస్ రెడ్డిక్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ సీనియర్ సభ్యులు నీలా శ్రీనివాస్ బోనగిరి అంజయ్య చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ బుద్ధారెడ్డి కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు శ్రీధర్ ప్రభాకర్ శ్రీను మొదలగువారు పాల్గొన్నారు

# పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

-కర్ణం పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ కు భారీ ఎత్తున తరలివచ్చి భక్తులు
-అమ్మను దర్శించుకున్న, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి
-భక్తులకు తగిన సౌకర్యాలు కలిపించిన ఆలయ కమిటీ సభ్యులు



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా:పవిత్ర పుణ్య క్షేత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మాఘ అమావాస్య జాతరకు ఆలయ అర్చకులు తెల్లవారుజామున శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మాఘ అమావాస్య రోజు అమ్మవారిని చేసేందుకు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రధానంగా జంట నగరాలైన హైదరాబాదుతో పాటు, పొరుగు రాష్ట్రాలు అయినా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి సుమారు లక్షల మంది భక్తులు తరలి వచ్చారు మాఘ అమావాస్య పురస్కరించుకొని శ్రీ రేణుక అమ్మ వారిని వివిధ రూపాలలో మొక్కుల్లో చెల్లించుకున్న భక్తులు,భక్తుల సౌకర్యాల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు,శ్రీ రేణుక ఎల్లమ్మ మాత అమ్మవారిని దర్శించుకున్న, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మాఘ అమావాస్య పురస్కరించుకొని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,శ్రీ రేణుక మత భవాని మాత అమ్మవారిని దర్శించుకున్నరు వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సత్కరించారు



# రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి




హుజూర్ నగర్//మనప్రజా ప్రతినిధి: ఈనెల 31వ తేదీన వరంగల్ సిటీలోని హంటర్ రోడ్డులో గల సంతోషిమాత దేవాలయం వద్ద గల ఐరన్ అండ్ సిమెంట్ సిండికేట్ కార్యాలయంలో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం నాడు ఆయన హుజూర్ నగర్ లో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... బీసీల హక్కుల సాధన కొరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న బీసీ సంఘాలన్నీ ఐక్యమై, ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమాలు ఊపదుకుంటున్నాయని, గతంతో పోల్చుకుంటే బీసీల మధ్య ఐక్యత మరియు సఖ్యత ఏర్పడుతోందని ఇది హర్షించదగ్గ పరిణామం అని ఆయన వ్యాఖ్యానించారు. 31న వరంగల్లో జరిగే బీసీ హక్కుల సాధన సమితి సమావేశాల్లో, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ కానివ్వండి విద్యా వైద్య ఉద్యోగ ఉపాధి మరియు ఉద్యోగుల ప్రమోషన్ల రిజర్వేషన్లు కానివ్వండి, అన్నీ కూడా దామాషా పద్ధతిలో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారమే కేటాయింపులు జరగాలని వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో కూడా 92 శాతంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల అభివృద్ధి కొరకు కేటాయించాలని అందుకు అనుసరించిన వ్యూహాల గురించి పోరాటాల గురించి ఈ సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు, శ్రీను బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లావుల రమేష్, జక్కుల శ్రీనివాస్, జక్కుల రమణ పాల్గొన్నారు

# రైతులు సాగు చేయాలి...



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆయిల్ పామ్ పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు.ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని చెరువుల వద్ద శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యాయని రైతులు ఫిర్యాదు చేయగా, విచారణ చేసి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చెరువుల కబ్జా, ఆక్రమణలపై విచారణ చేసి ఫిబ్రవరి 15 లోపు నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లను ఆదేశించారు.పామ్ ఆయిల్ పంట కోత యంత్రాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ద్వారా ఆయిల్ పామ్ పంట వెయ్యి ఎకరాలలో క్లస్టర్ ఉంటే రైతులకు లాభం అయ్యే విధంగా లేబర్ సరఫరా చర్యలు చేపడతామని అన్నారు. గ్రామంలో అర ఎకరం వరకు లీజ్ కు ఇస్తామని నెల రోజుల వ్యవధిలో క్లస్టర్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అత్యాధునిక వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు సరఫరా చేసే ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాదా బైనామా దరఖాస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే పరిష్కారం మేరకు జిల్లాలో చర్యలు చేపడతామని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్, గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ, టి.ఎస్.ఎం.ఐ.పీ నాగమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెలవారి సమీక్ష సమావేశం
## ఎస్పీ



మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా పోలీసు అధికారులతో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేయాలి, పిర్యాదులపై త్వరగా స్పందించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. వాహనాల నాణ్యతను పరిశీలించి కండిషన్లో ఉంచాలి అని తెలిపినారు. ఈ కార్యక్రమం ఎ ఆర్ అదనపు జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి , కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, ఏఆర్ డి.ఎస్.పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం,డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ లు ఎస్సై లు, డిసిఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు




# ట్రాఫిక్ భద్రతా నియమాలను పాటిస్తే
# రోడ్డు ప్రమాదాలు జరగవు




మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం రోడ్డు భాగంగా ట్రాఫిక్ భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ప్రజలలో చైతన్యం నింపిన ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులను ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అభినందించారు. నెహ్రూ యువ కేంద్రం, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలో ఉత్సాహంగా వారం రోజుల పాటు అవగాహన కల్పించిన విద్యార్థులకు ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చెసిన కార్యక్రమంలో ప్రశంస పత్రాలు అందజేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, అలాగే మద్యం తాగి వాహనం నడపరాదని, ఫోర్ వీలర్స్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, అలాగే అత్యవసర వాహనాలకు దారి ఇవ్వాలని, ఎవరికైనా ఆక్సిడెంట్ అయిన వెంటనే అక్కడ ఉన్న వారు గాయపడిన వారిని హాస్పిటల్ కి పంపించి చికిత్స చేయించవలెనని పోలీసులకు లేదా 108 కు సమాచారం ఇవ్వాలని అన్నారు. వేగంను తగ్గించుకోవాలని, ఆటోలో ఎక్కువ మంది ప్యాసింజర్ లో నింపుకోకూడదని, రాత్రి వేళలో నిద్ర వచ్చినట్లయితే పార్కింగ్ ఏరియాలో వాహనాన్ని పెట్టి నిద్రపోవాలని సూచించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు, ఎం వి ఐ వెంకట రమణ, ఎ ఎం వి ఐ స్వర్ణలత, ఎస్సై రవి, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్, కాలేజ్ ప్రిన్సిపల్ డా.,పద్మావతి, ఎన్ ఎస్ ఎస్ పీఓలు రామకుమార స్వామి, శ్యామలదేవి, షారుఖ్ ఇమ్రాన్ పాల్గొన్నారు.




# అలసత్వం వీడాలి

-ల్యాబ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు
-నిఘా నీడన ప్రాక్టికల్స్
-4 విడతలుగా నిర్వహణ
-అలసత్వం వీడాలి -డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి




మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిఘా నీడన పకడ్బందీగా జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 28 వరకు జరిగే ఈ పరీక్షల నిర్వహణ కోసం ఈ సంవత్సరం అన్ని ప్రయోగశాలలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేయనున్నారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్ తో బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్ విద్యాధికారి డిఐఈఓ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పరీక్షలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని చెప్పారు. ప్రిన్సిపల్స్ అధ్యాపకులు సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అలసత్వం విడాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎగ్జామినర్ ఒకరోజు ముందుగానే పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ప్రయోగశాలల వసతులు, మెటీరియల్ తదితర విషయాలను చూసుకోవాలని అన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్ష ఎప్పుడు తదితర విషయాలను స్పష్టంగా వివరించాలన్నారు. అధ్యాపకులు సిబ్బంది పరీక్షా సమయంలో తప్పనిసరిగా ఐడి కార్డులు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఇప్పటికే ఆన్సర్ బుక్ లను పరీక్షా కేంద్రాలకు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో మొత్తం 62 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈసారి ప్రాక్టికల్ పరీక్షలకు డిపార్ట్మెంటల్ అధికారుల నియామకం లేదన్నారు. జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు జ్యోతి, గంగాధర్, దేవయ్య ప్రిన్సి పల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూచంగారి శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డిలు పరీక్షల నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సన్మానం




మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: -ప్రిన్సిపల్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా సత్యనారాయణ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కూచంగారి శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ విద్య బలోపేతానికి, విద్యార్థుల సమస్యలతో పాటు ప్రిన్సిపల్స్ కు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో తన శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. జాయింట్ సెక్రటరీగా హిమబిందు (ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సిద్దిపేట), రాష్ట్ర కౌన్సిలర్ గా జ్యోతిర్మయి (ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల గజ్వేల్), ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని అసోసియేషన్ బాధ్యులు శాలువాతో సన్మానించి అభినందించారు.